జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 8 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com










# టెక్నాలజీ వినియోగించండి

- క్రైం రేట్ జీరో కావాలి
- క్రైం హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
- జీరో క్రైం రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలి
- సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలి
- రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలి
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైం రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని - మిగతా3లో



## జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

- జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్
- దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.
- దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు
- జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం 2






## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



- మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారు
- డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారు
- ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా?
- ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారు



## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

- ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహావూర్ హుస్సేన్
- పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశా
- ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా..
- తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడి

## చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు



- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ
- చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్దానాలు ఎందుకు ఇచ్చారు?
- ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయ్యరా?
- అడిగితే మక్కెలు విగకొడతాం, తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు.
- కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?.

**కాకినాడ**

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు కచ్చింగా మోసపోతారని.. ఇలా మాయమాటలు చెప్పేవాళ్లను మోసగాళ్లు అనడంలో తప్పే లేదని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం వంగా గీత అధ్యక్షతన పిఠాపురంలో జరిగిన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బొత్స పాల్గొని ప్రసంగించారు. చంద్రబాబు అసలు సూపర్ సిక్స్ వాగ్దానాలు ఎందుకు ఇచ్చారు? ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయ్యరా?. అడిగితే మక్కెలు విగకొడతాం, - మిగతా3లో

# టెక్నాలజీ వినియోగించండి..

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హెూటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరించారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్ధ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్దిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం%-% మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు

# చంద్రబాబు వంద చెబితే.. లోకేష్ రెండొందలు చెబుతున్నాడు

-మొదటిపేజీ తరువాయి

తాట తీస్తాం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ అంటున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ప్రజలు తేరగా ఉన్నారా?. ఒక్కసారి గ్రామాల్లో తిరగండీ.. ఎవరికి మక్కెలు విరగకొడతారో తెలుస్తుంది.

మాయమాటలు చెప్పేవాళ్ళను మోసగాళ్ళని అనలా? వద్దా?. కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క ఉద్యోగం ఇచ్చిందా?. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలు, రైతులు మోసపోతారు. చంద్రబాబు వంద అబద్దాలు చెబితే.. లోకేష్ రెండు వందల అబద్దాలు చెబుతారు. ఏప్రిల్.. మే మాసంలో రైతులు అన్నదాత సుఖీభవ ఇస్తామని లోకేష్ అసెంబ్లీ సాక్షిగా చెప్పాడు. ఇప్పుడు ఏ నెల నడుస్తుందో రైతులు,ప్రజలు గుర్తించాలి. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు వెళ్ళాలి అని బొత్స పిలుపు ఇచ్చారు.

పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జి వంగా గీతా మాట్లాడుతూ.. ఎన్నికల తరువాత పిఠాపురంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు నాకు వెన్నంటే ఉన్నారు. ఏలేరు వరదల సమయంలో జగన్ వెంట జనం ఉన్నారు అని చూపించారు.

దాడిశెట్టి రాజా మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక వీదికో రెండు బెల్టు షాపులు పెట్టారు. నాణ్యమైన గంజాయి వ్యాపారం చేసి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారు. చంద్రబాబు మాటలను రాష్ట్ర ప్రజలు విశ్వసించరు. చంద్రబాబు మాటలకు విలువలు.. విశ్వసనీ



యత ఉండదు. అందుకే బాబు హామీలకు నాది భాధ్యత అని గత ఎన్నికల్లో పవన్ చెప్పారు. ఇద్దరు మాటలు విని రాష్ట్ర ప్రజలు మోసపోయారు.

ధాన్యాగారంగా ఉన్న పిఠాపురంలో ఇప్పుడు రైతుల పరిస్థితి ఏమిటీ?. నాలుగు సార్లు ముఖ్యమంత్రి గా చేసిన చంద్రబాబు.. ఇప్పటి వరకు కుప్పాన్ని...స్వర్ణ కుప్పం ఎందుకు చేయ్యలేదు. సుపరిపాలనలో తొలి అడుగుకు టీడీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేస్తున్నారు.


జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అయిన తరువాత పిఠాపురం నియోజకవర్గం కు పవన్ ఎన్నిసార్లు వచ్చారు?. పిఠాపురం లో ప్రజల సమస్యల మీద ఒక్క క్షణం ఆలోచించే పరిస్థితిలో లేరు. వాలంటీర్ల ద్వారా అదృశ్యమయ్యారని చెప్పిన పవన్.. మరి ఆ మహిళలను వెనక్కి తీసుకువచ్చారా?. కాపు సామాజిక వర్గంలో యువత పవన్ ను హీరోగా భావించి వెనుక తిరిగారు. వారంతా ఇప్పుడు తమను తాము ప్రశ్నించుకోవాలి. పవన్ ముఖ్యమంత్రి అవ్వడం కోసం పార్టీ పెట్టారా?. లేదంటే చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేయ్యడానికి పార్టీని పెట్టారా? చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేయ్యాలని తాపత్రాయ పడే పవన్ ను హీరోగా చూడడం ఖర్మ.

వంగవీటి మోహన రంగా , ముద్రగడ పద్మనాభం లాంటి వాళ్ళను కాపులు హీరోలుగా చూడాలి. సినిమాలో నాలుగు స్టెప్పులు వేసి..బయటకు వచ్చి మైక్ పట్టుకున్న వ్యక్తిని హీరోగా చూడడం దౌర్భాగ్యం. రానున్న రోజుల్లో పవన్ కల్యాణ్‌కు, వంగా గీతా కు మధ్య ఉన్న వ్యత్యాసం పిఠాపురం ప్రజలకు కచ్చితంగా తెలుస్తుంది. రాజకీయంగా జన్మనిచ్చిన పిఠాపురం లో పవన్ అంతం అయ్యేలా వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలి.

తోట నరసింహం మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి వైఎస్ జగన్. దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. మేనిఫెస్టోను భగవత్ గీత,బైబిల్,ఖురాన్ గా ఆరాధించారు. మరో 15-20 ఏళ్ళు కూటమి కలిసే ఉంటుందని పవన్ అంటున్నారు. పిఠాపురం లోనే కూటమీకి బీటలు వారాయి. జెండాలతో.. కుర్చీలతో కూటమి నేతలు కొట్టుకుంటున్నారు.

# 25 ఏళ్ల తర్వాత తీరనున్న కల

**కాకినాడ :** కోనసీమ వాసులకు గుడ్ న్యూస్. అప్పుడెప్పుడో 2000లో ప్రారంభమైన ప్రాజెక్టు ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. కోర్టు కేసులు ఇతర సమస్యలతో మూలనపడిన రైల్వే ప్రాజెక్టు ఇప్పుడు వేగంగా సాగుతందని ప్రజలు భావిస్తున్నారు. కోనసీమ రైల్వేలైన్ నిర్మాణానికి 2000లో శంకుస్థాపన చేశారు. కాకినాడ నుంచి కోటిపల్లి, అమలాపురం, రాజోలు, సిద్ధాంతం మీదుగా నర్సాపురం వరకు ఈ కోస్తా రైల్వే లైన్ నిర్మించాలని అప్పట్లో ప్రభుత్వం భావించింది. తొలి అలైన్‌మెంట్ 2001లో వచ్చింది. కాకినాడ నుంచి కోటిపల్లి వరకు పనులు కూడా మొదలయ్యాయి. వివిధ కారణాలతో అక్కడి నుంచి ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ కావడంతో ప్రక్రియ ముందుకు సాగే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వేలైన్ భూసేకరణ, రీ అలైన్‌మెంట్ సర్వేల విషయంలో చాలా మంది రైతులు కోర్టును ఆశ్రయించారు. అప్పట్లో తక్కువ పరిహారం ఇచ్చారని మరింత కావాలంటూ కోర్టుల్లో పిటిషన్లు వేశారు. పరిహారంలో జరిగిన అన్యాయాన్ని సరి చేయాలని పాతికేళ్లుగా పోరాడుతున్నారు. దీంతో పనులపై ఇన్ని రోజులు కోర్టులు స్టే విధించాయి. ఇన్ని రోజులు విచారణ తర్వాత కోర్టులు ఆ స్టేలను ఎత్తివేస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. దీంతో పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా పోయింది. 102.507 కిలోమీటర్ల పొడవుతో రైల్వేలైన్ నిర్మించాలని ప్లాన్ చేశారు. ఇందులో కాకినాడ నుంచి కోటిపల్లి వరకు అంటే దాదాపు 45కిలోమీటర్ల నిర్మాణం పూర్తి అయింది. ఇంకా యాభై కిలోమీటర్లకు పైగా లైన్ నిర్మించాల్సి ఉంది. కోటిపల్లి నుంచి నర్సాపురం ఉన్న భూసేకరణ సమస్యతో పనులకు ఆటంకం ఏర్పడింది. కోటిపల్లి నుంచి భట్నవిల్లి వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయింది. అక్కడి నుంచి నర్సాపురం వరకు చేపట్టాల్సిన భూసేకరణే ఈ ప్రాజెక్టుకు అడ్డంకిగా మారింది. ఏదోలా చేసి పనులు పూర్తి చేయాలని 2016 నుంచి జరుగుతున్న ప్రయత్నాలు సఫలం కాలేదు. పదేళ్లుగా గోదావరి మూడు నదీపాయలపై పిల్లర్ల పనులు పూర్తి చేశారు.



మిగతా పనులకు టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. కానీ పనుల్లో మాత్రం వేగం కనిపించలేదు. వైసీపీ ప్రభుత్వం ఈ రైల్వేలైన్ కోసం కావాల్సిన భూసేకరణకు చర్యలు చేపట్టింది. 2024 ఫిబ్రవరిలో 50 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరు చేసింది. అమలాపురం, మామిడికుదురు, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలలో భూసర్వే కూడా చేపట్టారు. కానీ పనుల్లో పురోగతి కనిపించలేదు. కోర్టు కేసులతోపాటు అలైన్‌మెంట్‌లో వచ్చిన సమస్యలు కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పవచ్చు. 216 బైపాస్ నిర్మాణం కారణంగా రైల్వే ట్రాక్‌కు ఆనుకొని రోడ్డు వెళ్తోంది. దీని వల్ల రైల్వేట్రాక్ నిర్మాణం సరికాదని నిపుణులు అభిప్రాయపడ్డారు. రోడ్డు దిగిన వెంటనే ట్రాక్ దాటాల్సి ఉందని ఇది భవిష్యత్‌లో ప్రమాదాలకు కారణమవుతుందని కూడా తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అంచనా వేశారు. ఈ సమస్యలు గుర్తించి అలైన్మెంట్ మార్చారు. బైపాస్ స్టార్ట్ కాక ముందే రైల్వేలైన్ వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని ప్రకారం భట్నవిల్లి, కామనగరువు, చిందాడగరువు, రోళ్లపాలెం, ఇమ్మిడివరప్పాడు, పేరూరుపేట మీదుగా బోడసకుర్రు రైల్వేలైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్లాన్ ప్రకారం రెండు చోట్ల మాత్రమే 216 జాతీయ రహదారి మీదుగా రైల్వేలైన్ వెళుతుంది. ఇప్పుడు కొత్త అలైన్మెంట్‌కు ఆమోదం, కోర్టు కేసులో ఎత్తివేయడంతో అధికారులు పనులు వేగం పెంచారు. భూసేకరణ ప్రక్రియ వేగం పెంచారు. ఈ సేకరణ పూర్తి అయితే పెండింగ్ పనులు పూర్తి కావడానికి ఎంతో సమయం

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

**న్యూఢిల్లీ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నారా లోకేష్ సూచించారు రాష్ట్రంలో వైయస్ జగన్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని ప్రతి మంచి పనిని వారు వ్యతిరేకిస్తున్నారని మనం ప్రజలకి వాస్త విషయాలు ఎప్పటికప్పుడు చెబుతూ ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకుల సైతం నిత్యం కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ పార్టీ కార్యకర్తలని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అందరూ నాయకులు ఆ విధంగా పని చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నారా లోకేష్ నెల్లూరు పర్యటన విజయవంతం చేశారు అడుగడుగునా మంత్రి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి

## ఇండోసోల్ వద్దు

**నెల్లూరు :** కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. "అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్‌ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్ట్‌లు అంటున్నారు.అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

## జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి అనగాని

**తిరుపతి:** జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకోసం నియోజకవర్గాలు, జిల్లాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్, పీ-4పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజన్ ప్లాన్ తయారీకి ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి. తిరుపతి జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టాలి. బంగారు



కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూడా కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి ఆదుకున్నామన్నారు.

# జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన




**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యుమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు. హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జన గణన కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మూడు అంచెల విధానాన్ని అవలంబిస్తున్నారు. ప్రతిదశలో జాతీయ శిక్షకుడు, మాస్టర్ శిక్షకుడు, ఫీల్డ్ ట్రైనర్ ఉంటారు. ఫీల్డ్ ట్రైనర్లు సుమారు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తాడు. జనాభా లెక్కల వేళ కౌంట్ మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి బ్లాక్‌కు ఓ ఎన్యుమరేటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జిల్లాలు, సబ్ జిల్లాలు, తహసిల్, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల యూనిట్లను ఏర్పాటు చేసిన మూడు నెలల తర్వాత సెన్సెస్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

# లగేజీ ప్యాక్ చేసుకున్నాం.. సీజేఐ నివాసం ఖాళీ చేస్తున్నాం



న్యూఢిల్లీ: మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు.. రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్లు ఆరోగ్యం దృష్ట్యా .. బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి.. వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇళ్లు పూర్తి అయిన సమాచారం అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా.. 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. షిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జీలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ.. తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెల్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

## మెట్రో'లో జనం కిటకిట.. తొక్కిసలాట భయంలో..



మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘాట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ప్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్‌హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం



జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

**పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..**

బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రిరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

## 'మహా'తీరంలో పాక్ నౌక? అంతటా హై అలర్ట్



ముంబై: మహారాష్ట్ర తీరంలో కలకలం చెలరేగింది. భారత నావికాదళ రాడార్ సముద్రంలో ఒక అనుమానాస్పద నౌకను గుర్తించగా, అది పాకిస్తాన్ ఫిషింగ్ నౌక అయివుండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్‌దండా తీరం సమీపంలో ఈ అనుమానాస్పద నౌక కనిపించిన దరిమిలా మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ తీరం వెంబడి భద్రతను మరింతగా పెంచారు. తీరం వెంబడి పోలీసు దళాలను మోహరించారు. ముందు జాగ్రత్త చర్యగా రాయగఢ్ జిల్లాలో భద్రతను పెంచారని ఒక అధికారి తెలిపారు. ఆదివారం రాత్రి భారత నావికాదళ రాడార్ రెవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో అనుమానస్పద నౌకను గుర్తించింది. ప్రస్తుతం పోలీసులు, సముద్రతీర భద్రతా సిబ్బంది ఆ నౌక కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ), బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), నేవీ కోస్ట్ గార్డ్ సిబ్బంది అనుమానాస్పద నౌక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అంచల్ దలాల్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు తీరానికి చేరుకున్నారు. ఆ నౌకను చేరుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే వాతావరణం అనుకూలంగా లేని కారణంగా వారు వెనుదిరిగారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవను గుర్తించి, దానిని చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావడం లేదు.

## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

26/11 ముంబయి ఉగ్రదాడుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్ రాణా తన నేరాన్ని అంగీకరించాడు. అంతేకాదు.. పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశానని విచారణలో వెల్లడించాడు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సోమవారం ఓ కథనం ప్రచురించింది. ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా.. ప్రస్తుతం ఢిల్లీ తిహార్ జైలులో %చీ×ూ% కస్టడీలో ఉన్నాడు. అయితే ముంబై క్రైమ్ బ్రాంచ్ విచారణలో 2008 ముంబై ఉగ్రదాడుల్లో తన ప్రేమయం ఉన్నట్లు అంగీకరించాడు. అంతేకాదు తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడించాడు. లష్కరే తోయిబా కేవలం ఉగ్రవాద సంస్థ మాత్రమే కాదని ప్రధానంగా ఓ గూఢచార సంస్థలా పనిచేస్తుందని తహవూర్ రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ముంబైలో ఇమ్మిగ్రేషన్ సెంటర్‌ను ఓపెన్ చేయాలన్న ఆలోచన తనదేనని, ఆ కార్యాలయం ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలను వ్యాపార ఖర్చులుగా చూపించానని, 2008 నవంబర్‌లో జరిగిన ముంబయి దాడుల సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని, అది ఉగ్రవాదుల ప్రణాళికలో భాగమే అని అంగీకరించాడు. దాడులకు ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వంటి ప్రదేశాలను స్వయంగా పరిశీలించినట్టు తెలిపాడు. అంతేకాదు.. ఈ దాడులు పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (%×ూ×%) సహకారంతోనే జరిగాయని తాను నమ్ముతున్నట్లు తహవూర్ రాణా వెల్లడించాడు. ఈ మేరకు ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది. ఇదిలా ఉంటే.. ముంబై దాడుల్లో తన ప్రమేయం లేదంటూ రాణా ఇప్పటిదాకా బుకాయిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. కానీ తాజా విచారణలో తన పాత్రను అంగీకరించడంతో పాటు పాక్ నిఘా వ్యవస్థ ప్రేమయం ఉండొచ్చన్న వ్యాఖ్యలు ఈ కేసును కీలక మలుపు తిప్పేలా కనిపిస్తున్నాయి.

## త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్..

**గవర్నర్‌ను కలిసిన తిప్రా మోతా చీఫ్**

**కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ ఎమ్మెల్యే హెచ్చరిక**

**సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు**



**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.

కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.

మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్‌టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. 33 సీట్ల ఆధిపత్యంతో తిరిగి అధికారంలోకి వచ్చాయి.

కాగా, గత ఏడాది మార్చిలో కేంద్రం, త్రిపుర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత బీజేపీ, ఐపీఎఫ్‌టీ సంకీర్ణ ప్రభుత్వంలో టీఎంపీ చేరింది. అయితే కూటమి ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని తాజాగా ఆ పార్టీ భావిస్తున్నది.

# వజ్రకూటంలో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**కాకినాడ జిల్లా జూలై 7( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని వజ్రకూటం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకుడు ,ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో పాటు ముఖ్య అతిధులగా నియోజకవర్గ పరిశీలికులు మెట్ల రమణ బాబు,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు,క్లస్టర్ ఇంచార్జి వెన్నా శివ, నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వత సురేష్,మీసాల రాజు,మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు,లీగల్ సెల్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు తదితర టీడీపీ నాయకులు ఇంటింటికి తరలివెళ్లి కూటమి ప్ర భుత్వం ఏడాది పాలన అభివృద్ధి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో అభివృద్ధి చేస్తున్నారని, ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తున్నారని అన్నారు.


# నాయనార్ల విగ్రహ ప్రతిష్టకు హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్





**కాకినాడ జిల్లా జూలై 7 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో అరుణాచలేశ్వర నాయనార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టి అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ సోమవారం విచ్చేశారు.రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్ర మాధవ్ కు కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊటా వీరబాబు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పోకల నాగేంద్ర మాధవ్ మాట్లాడుతూ రాచపల్లి గ్రామంలో అరుణాచలేశ్వర స్వామి ఆలయం చాలా ప్రసిద్ధిగాంచిందని అరుణాచలేశ్వర నాయనార్లు విగ్రహ ప్రతిష్టకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు .అరుణాచలేశ్వర ఆలయం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ పూర్వ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్,కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు,కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం టౌన్ మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్ ,ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యవసాయ శాఖ కమిటీ మెంబర్ రెడ్డి వరలక్ష్మీ,ప్రత్తిపాడు మండల పూర్వ అధ్యక్షులు కందా వీర స్వామి,ఏలేశ్వరం టౌన్ మాజీ అధ్యక్షులు రెడ్డి లోవరాజు,కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టి వెంకట రమణ,కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కించ జోగి రాజు,జగ్గంపేట భారతీయ జనతా పార్టీ ఇంచార్జి సాహితీ వర్మ,కిర్లంపూడి మండల బీజేపీ అధ్యక్షులు యడాలి రాంబాబు, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ,ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి ఎస్ఐ జి. అశోక్ గారిని ఘనంగా సన్మానించిన యువకులు



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 07** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎస్సై జి.అశోక్ పుట్టినరోజు సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ యూత్ వింగ్ అధ్యక్షుడు ప్రముఖ క్రికెటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జి అశోక్ కుమార్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన జాతుల నుండి ఎంతో కష్టపడి చదివి ఎస్ఐగా ఎదిగి నిరుపేద విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన జి.అశోక్ ఎస్సైగారు ప్రజలకు ఎంత సేవ చేస్తున్నారని ముఖ్యంగా ఆటో వర్కర్స్ ను చిన్న వ్యాపారస్తులను ఎటువంటి వేధింపులు లేకుండా వారికి ఎంతో సహకరిస్తూ నిరుపేదల గుండెల్లో చోటు సంపాదించుకున్నాడు అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన పుట్టినరోజు సందర్భంగా కూడా ఎటువంటి ప్రచారం లేకుండా ఎంతో మందికి సహాయం అందించాడని ఆయన చేస్తున్న కార్యక్రమాలు నచ్చి ఈరోజు యువతరానికి స్ఫూర్తిగా ఉండాలని ఆయన ఒప్పుకోక పోయినప్పటికీ ఘనంగా సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ యూత్ వింగ్ అధ్యక్షుడు శ్రీకాంత్ టి. రామచంద్రుడు, పి. మల్లికార్జున, ఎస్. హరి కే .సుధాకర్, సురేషు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న గ్రంథాలయ అధికారిణికి ఘన సన్మానం



**(ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 07** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణి కవిత బాయి బదిలీపై గూడూరుకు వెళుతుండంతో వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ వెల్దుర్తి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్దడంలో తన వంతు చిత్తశుద్ధితో గ్రంథాలయ అధికారిణి కవిత బాయి కృషి చేశారని గ్రంథాలయ కేంద్రంగా దాదాపుగా 350 కార్యక్రమాలను ఆమె ఇక్కడ పనిచేసిన కాలంలో గ్రంథాలయంలో నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి సుంకన్న మాట్లాడుతూ వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణి కవిత బాయి ఎంతోమంది నిరుపేదలకు, వృద్ధులకు స్వచ్ఛంద సేవ సంస్థలతో కలిసి సేవ చేశారని ఆమె బదిలీపై వెళ్లడం తీరని లోటు అని తెలిపారు. సత్యసాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గఫూర్ మాట్లాడుతూ ఎన్నో చోట్ల మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పుస్తకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత కవితా భాయి కి దక్కుతుందని అందరికీ స్ఫూర్తి కలిగించేలా విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు వేసవి శిక్షణ శిబిరాలలో నే కాకుండా సొంతంగా ఎన్నో బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు. వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ అధ్యక్షులు వైద్యం రామానాయుడు మాట్లాడుతూ కవితా బాయి లాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారని చిత్తశుద్ధితో తమ వృత్తినే దైవంగా భావించి కృషి చేస్తారని ఆమె ఎక్కడ ఉన్నా అక్కడ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. న్యాయవాది షేక్షావలి మాట్లాడుతూ సేవ చేస్తే అంతకంత డబ్బు తిరిగి వస్తుందని కవితా బాయి లాంటి అధికారులు ఈ దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, తోటమ్మ జడ్పిటిసి సుంకన్న, సత్యసాయి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గఫూర్, వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ అధ్యక్షులు వైద్యం రామనాయుడు, న్యాయవాది శేక్షావలి, జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ భాష, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన'తో రాష్ట్రం సుభిక్షం:

**శ్రీనివాస్, గుబ్బల శ్రీరామ్**

**జిన్నూరులో కూటమి ప్రభుత్వం**

**సుపరిపాలనపై కరపత్రాల పంపిణీ**



**ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ) న్యూస్ పోడూరు, జులై -7 :** కూటమి ప్రభుత్వ సుపరిపాలన'తో రాష్ట్రం సుభిక్షంగా ఉందని జిన్నూరు మాజీ ఉప సర్పంచి, బూత్ కన్వీనర్ యలకల శ్రీనివాస్, టిడిపి బీసీ నాయకుడు గుబ్బల శ్రీరామ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సుపరి పాలనలో తొలి అడుగు నినాదంతో ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఇంటింటికీ ప్రచారాన్ని సోమవారం మండలం జిన్నూరు11 బూత్ లో కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమాన్ని స్వయంగా చేపట్టిన కత్తిరి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రచారాంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న ప్రజల నుంచి సానుకూల స్పందన లభించి పథకాల లబ్ధితో ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారు అన్నారు . ఈ కార్యక్రమంలో పోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూర్య రావు (సూరి) పోడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్ సేవా మిత్ర సభ్యులు బిరుదు కోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూలలంకలో కాలువ పూడిక తీత పనులు..

**పాదం ప్రసాద్,, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు..**



**పోలవరం ప్రజా జ్యోతి జూలై 7** పోలవరం మండలంలో స్థానిక మూలలంకలో కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లో కాలువ పూడిక,గట్టు డంపింగ్ పనులు చేపడుతున్నట్లు కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో తీసిన మట్టిని మూలంకలో డంపింగ్ చేయడం వల్ల కాలవపూడికుపోయి నీరు నిలిచిపోయిందని, వర్షపు నీరు, కాలవ నుండి, చెరువుల నుండి వచ్చే నీరు కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లోకి వెళ్లక నీరు నిలిచిపోవడంతో పంటచేలు మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పాదం ప్రసాద్ తెలిపారు. మూలంక రైతులు పడుతున్న ఇబ్బందులను రైతులతో కలిసి ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ కి తెలియజేయగా ఆయన ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్ట్ మెగా కంపెనీ సహాయ సహకారాలతో కాలువ పూడిక తీత పనులు, గట్టు డంపింగ్ పనులను చేపట్టిన్నట్లు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు

## పెద్దపద్మాపురం శ్రీ వేంకటేశ్వర ఆలయానికి లక్ష రూపాయలు విరాళం..



**మెలియాపుట్టి జులై 07 ప్రజా జ్యోతి న్యూస్..** ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా కొరసండ గ్రామానికి చెందిన అమిర్తి అనసూయమ్మ ,అనంతరావు దంపతులు స్వామివారికి బూరి విరాళం... శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ మహోత్సవంసందర్భంగా అత్యంత భక్తి శ్రద్దలతో జరిపిన స్వామి వారి కల్యాణ మహోత్సవ మహత్యానికి ఆకర్షితులై ఆ స్వామి వారే వేదపండితులు ద్వారా పిలుపు నిచ్చారేమో అన్న భక్తి భావంతో శ్రీ దేవదేవుని అనుగ్రహ పాత్రులై నిత్య ఆరాధన-అభిషేకం దృష్ట్యా స్వామివారి ప్రత్యేక సేవలో భాగం అవ్వాలనే సంకల్పం అమిర్తి అనసూయమ్మ సంకల్పం చేయటంతో పాటు 6 వారాలు లోపే, గత నెల మొదటి శనివారం(జూన్ 7) ఏకాదశి పవిత్ర దినమున శ్రీ స్వామివారి ఆరాధనలో స్వయంగా పాల్గొని అక్షరాలా లక్ష రూపాయలు విరాళం ఆలయ పండితుని సమక్షములో శ్రీ అమిర్తి అనంతరావు, అనసూయమ్మ దంపతులు, లింగాల సంజీవరావు మాస్టర్ కి అందివ్వటం జరిగింది..ప్రధానంగా కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య అనుగ్రహం కలగటం వలెనే ఈ ఆలోచన రావటం, అంతే వేగంగా ఈ కార్య రూపం దాల్చటం జరిగిఉంటుంది అని ప్రగాఢంగా నమ్ముతూ...ఆ రోజు ఎంతో మంది భక్తులు ఉన్నా ఎవరికీ రాని ఆలోచన ఈమెకి రావటం అంటే అది బహుశా శ్రీ స్వామివారి లీల ఈ ఆదర్శమైన దైవ కార్యం మరింత మందికి ప్రేరణ కలిగించాలని, వీరి కుటుంబానికి శ్రీ స్వామి వారి దివ్య అనుగ్రహం సదా ఉండాలని వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించారు వేద పండితులు ఈ పుణ్య దంపతులు ఎందరికో ఆదర్శం.ఇటువంటి దైవ కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిని కలిగించాలని,, దేవాలయం పట్ల మరింత సానుకూల దృక్పథం కలగాలిని మనసార గ్రామస్థులు ఆ దంపతులను ఘనంగా సత్కరించారు.

## కోన ప్రభాకరరావు విగ్రహ ప్రతిష్టకి అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ను కోరిన వైసీపీ నాయకులు

**జూలై 10న జయంతి సందర్భంగా శంకుస్థాపనకు విజ్ఞప్తి**




**బాపట్ల జులై 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో మాజీ స్పీకర్, గవర్నర్ స్వర్గీయ కోన ప్రభాకరరావు విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించాల్సిందిగా వైసీపీ పార్టీ నాయకులు సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి వినతిపత్రం అందించారు. గతంలో రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన విగ్రహాలను తిరిగి ఏర్పాటు చేయాలని 2023లో ఆల్ పార్టీ తీర్మానమైన నేపథ్యంలో, రాబోయే జూలై 10న ఆయన జయంతిని పురస్కరించుకొని శంకుస్థాపనకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వైసిపి పట్టణాధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఎంపీపీ చిన్న పోతుల హరి వైసిపి బాపట్ల ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి వికలాంగుల విభాగం అధ్యక్షుడు చల్లారామయ్య సీనియర్ నాయకుడు వడ్డే ముక్కల డేవిడ్ ఆర్టిఐ వింగ్ జోగి రాజా సోషల్ మీడియా ఆడే చందు బాపట్ల మండలం ఎం కొండల్ రెడ్డి

# లేబర్ కోడ్ల దర్దును కోరుతూ చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి శ్రీరాములు

**ప్రజా జ్యోతి తుగ్గలి** ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలని సోమవారం తుగ్గలి లో సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి శ్రీరాములు,ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలని సోమవారం సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జి శ్రీరాములు,ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఉన్న పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం బిజెపి నేతృత్వంలో మోడీ కనుసైగల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. కార్మికుల హక్కులకు ఇబ్బందులు కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగసంస్థలు ప్రైవేటీకరణ నుంచి ఆపాలని, స్కీం లలో పని చేసే వారిని కార్మికులుగా గుర్తించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే వంటి అంశాల పై డిమాండ్లతో జరిగే దేశవ్యాప్త సమ్మెలో తుగ్గలి మండలం నుండి కార్మికులు ఉద్యోగులు అంగన్వాడీలు ఆశ పంచాయతీ కార్మికులు బిల్డింగ్ కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కలసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మండల అధ్యక్షులు జి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటు తో టిడిపి నాయకుడు మృతి

**కలసపాడు జూలై 7 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ముత్తుముల నారాయణరెడ్డి (55) సోమవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందాడు. నారాయణ రెడ్డి కి గత మూడు రోజుల క్రితం అస్వస్థతకు గురి కావడంతో కడప లో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఆదివారం రాత్రి చెన్నైలోని విజయ ఆసుపత్రికి తరలించగా సోమవారం తెల్లవారుజామున ఆయన చికిత్స పొందుతూ తీవ్ర గుండె పోటు తో మృతి చెందారు. దీంతో చెన్నారెడ్డిపల్లె గ్రామంలో తీవ్ర విషాదఛాయలు ఏర్పడ్డాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీల నాయకునిగా నారాయణరెడ్డి పెండ్లమర్రి పంచాయతీలో ఎదిగారు. ఆయన తండ్రి ముత్తుముల నాగిరెడ్డి లెక్కల మాస్టర్ గా కలసపాడు ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసే ఎంతో మంది విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. నారాయణరెడ్డి మృతి పట్ల పెండ్లిమర్రి గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



# మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకను నిర్వహించేందుకు వైసీపీ శ్రేణులు తరలిరావాలి.

పాతపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**పాతపట్నం జూలై07 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ, ప్రజల నాయకుడిగా వై.ఎస్. రాజశేఖరరెడ్డి (వైఎస్ఆర్) ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక ధ్రువతార అని పేర్కొన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సామాన్య ప్రజలతో ఆయనకు ప్రత్యేక ఉన్న అనుబంధం, వారి సంక్షేమం కోసం ఆయన అహర్నిశలు తప్పించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ పాలన పేదల సంక్షేమ పథకాలకు, ఆదర్శప్రాయమైన పాలన ప్రజల మనస్సులో చిరకాలం గుర్తు ఉంటాయని అలాంటి వాటిలో ఆరోగ్యశ్రీ: పేదలకు తీవ్రమైన వ్యాధులకు ఉచిత వైద్య చికిత్స అందించే సార్వత్రిక ఆరోగ్య బీమా పథకం,జలయజ్ఞం: కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించడానికి, వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన భారీ నీటిపారుదల ప్రాజెక్టులు,ఫీజు రీయింబర్స్‌మెంట్: ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలు కల్పించిన పథకం,పావలా వడ్డీ: మహిళా స్వయం సహాయక బృందాలకు అత్యంత తక్కువ వడ్డీ రేటుతో రుణాలు అందించే కార్యక్రమం.ఈ పథకాలు ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది ప్రజల జీవితాలను గణనీయంగా మెరుగుపరిచాయి, తద్వారా ఆయనకు అపారమైన ప్రజాదరణను, "ప్రజల నాయకుడు" అనే బిరుదును సంపాదించి పెట్టాయి. తన ఆకర్షణ, బలమైన నాయకత్వం, రైతులు, పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతకు ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. వైఎస్ఆర్ విధానాలు ఆంధ్రప్రదేశ్‌లో గణనీయమైన సామాజిక, ఆర్థిక మార్పులకు పునాదులు వేశాయని,ఇప్పటికీ చాలా మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని అన్నారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు అపారం, ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావానికి ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.వైఎస్ఆర్ ని స్మరిస్తూ మంగళవారం నాడు నియోజకవర్గంలోని 5 మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడానికి వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 11:00 గం.లకు: ఎల్.ఎన్.పేట, ఉదయం 12:00 గం.లకు: హిరమండలం,మధ్యాహ్నం



01:00 గం.లకు: పాతపట్నం మధ్యాహ్నం 03:00 గం.లకు: మెలియాపుట్టి, మధ్యాహ్నం 04:00 గం.లకు: కొత్తూరు..ఈ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలోకి చేరికలు




**కొత్తూరు, జూలై 07 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలం, మదనాపురం, సోమరాజుపురం పంచాయతీ లనుండి కొంచాడ ఇళ్లంనాయుడు, రౌతు గణపతి, గేదెల తేజేశ్వరరావు, గొల్లంగి సూర్యనారాయణ, తదితరులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం నచ్చి బీజేపీ పార్టీ లోకి చేరడం జరిగింది.ఆ కార్యకర్తలు,నాయకులందరికీ బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు శ్రీకాకుళం బీజేపీ పార్టీ కార్యాలయం లో కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో కొత్తూరు బిజెపి మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు,జాన్ కటారి పాల్గున్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బైక్ ర్యాలీ



**గుంతకల్లు జులై 7 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టడానికి జులై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక హంపి రెడ్డి భవనం నుండి మెయిన్ రోడ్డు మీదుగా ఎన్టీఆర్ సర్కిల్, టివి టేషన్ సర్కిల్, పాత గుంతకల్లు, బీరప్ప గుడి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ నాయకులు బి శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, నాయకులు మారుతి ప్రసాద్, జగ్గలి రమేష్,ఎస్ కే యం భాష,జగదీష్,తిమ్మప్ప, సురేంద్ర,షబ్బీర్,రాము నాయక్,రంగనాయకులు, హరి,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ పాణి గ్రాహి సేవలు అభినందనీయం...






ఎన్ ఆర్ సింగ్ గిరిజన గ్రామంలో శివాజీ పాణి గ్రాహి కి సన్మానం..

**మందస జూలై07 ప్రజా జ్యోతి న్యూస్.** మందస మండలంలోని సరిహద్దు ఎన్ ఆర్ సింగ్ మారుమూల గిరిజన గ్రామం లో భారతీయ యువ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఒరియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, శివాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ పాణి గ్రాహి ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు .గ్రామ సరిహద్దులో శివాజీ పాణి గ్రాహి కి స్వాగతం పలికి భజన బృందం భక్త గీతాలు తో ఊరేగింపు చేపట్టారు. అభినందన సభ లో వక్తలు మాట్లాడుతూ ఎత్తునై కొండలు మధ్య జీవనం సాగిస్తున్న గిరిజనులకు సేవా కార్యక్రమాలు చేపట్టి మానవతా దృక్పదం చాటిన శివాజీ పాణి గ్రాహి కి అభినందించారు.నిరుపేదలకు దుప్పట్లు , స్వీట్లు అందజేశారు. సహపంక్తి భోజనాలు చేశారు .గిరిజనుల్లో హిందుత్వ భావాలు పెంపొందించారు.శివాజీ పాణి గ్రాహి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరియా బ్రాహ్మణ సంఘం వైస్ ప్రెసిడెంట్ జగదీష్ పండా, కార్యదర్శి దుర్గా పాణి గ్రాహి,శ్రీను వాసు పాడి,గోవింద దాస్,పైల .సవరరాజు ,ఒనుము. మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

గోస్తానీ నదిలో కిక్కేస తొలగింపు పనులకు శ్రీకారం. వెంకట్.





**పోడూరు / పెనుమంట్ర, జులై 7,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** గత సార్వ పంటలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు సాయం చేయాలని దృక్పథంతో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ,తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చొరవతో జిల్లా వాటర్ డిస్ట్రిబ్యూటరీ సంఘం నిధులతో గోస్తానీ నదిలోని కిక్కీస తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్అన్నారు. సోమవారం వేల్పూరు నుండి మాముడూరు వరకు గోస్తాని నదిలో పెరిగిపోయిన కిక్కేసా గుర్రపు డెక్క తొలగించి ఎగువ నుండి దిగువకు మురుగునీరు వచ్చే విధంగా పనులు చేపడుతున్నామని ఈ పనులు పూర్తయితే గోస్తాని నది పరివాహక ప్రాంత పంట భూములు ముంపుకు గురయ్యే ప్రమాదం తప్పుతుందని తెలిపారు. ఇటీవల గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా రైతులు తమ గోడు విన్నవించుకున్నారని రైతు సమస్యల పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యేలు కృషి చేస్తారని జిల్లా డిస్ట్రిబ్యూటరీ సంఘం చైర్మన మురళీ కృష్ణంరాజుఅన్నారు. ఈకార్యక్రమంలో నీటి సంఘ అధ్యక్షులు దొమ్మేటి భాస్కరరావు, వాటర్ డిస్టిబ్యూటరీ సంఘం అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, ఇరిగేషన్ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలన'తో రాష్ట్రం సుభిక్షం:





సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ.

**సారవకోట జూలై 07 ప్రజా జ్యోతి న్యూస్..** కూటమిప్రభుత్వ పరిపాలన'తో రాష్ట్రం సుభిక్షంగా ఉందని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సుపరి పాలనలో తొలి అడుగు నినాదంతో ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు ఇంటింటికీ ప్రచారాన్ని సోమవారం సారవకోట మండలం అలుదు, శివరాంపురం, గుమ్మపాడు, అక్కివలస తదితర గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యకమాన్ని స్వయంగా చేపట్టిన కత్తిరి. ప్రభుత్వ కార్యక్రమాలపై ఇంటింటికీ వెళ్లి ఆరా తీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనంపై లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రచారాంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న కత్తి'రి కీ ప్రజల నుంచి సానుకూల స్పందన కన్పించింది. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు చల్ల ఆనందరావు,జుట్టు నారాయణరావు,జనా నాగరాజు, ఇప్పిలి చంద్రయ్య,రవి కుమార్,శిమ్మ ఆనందరావు, హనుమంతు వెంకటరమణ మూర్తి, జంగం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు రెండోసారి న్యాక్ గ్రేడ్ మంజూరు



**గుంతకల్లు జులై 7 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాలకు నిర్దిష్ట విద్యా ప్రమాణాలు కు అనుగుణంగా ఉందనే కారణం తో ఇప్పుడున్న న్యాక్ గ్రేడ్ ను మరో ఐదు సంవత్సరాలు వరకు పొడిగిస్తూ,ఉన్నత విద్యాసంస్థల ప్రమాణాలను అంచనా వేసి గుర్తింపు ఇచ్చే ప్రభుత్వ సంస్థ ,నేషనల్ అసెస్ మేంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్( న్యాక్ )ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల కరస్పాండెంట్ కే. సీ. హరికుమార్,చైర్మన్ డి.ఏ మురళీకృష్ణ,కళాశాల సభ్యులు ఎంసీ బాలయ్య తెలిపారు. కళాశాలలో విద్యా ప్రమాణాలు,మౌలిక సదుపాయాలు, బోధనా విధానాలు,విద్యార్థు లకు లభించే సౌకర్యాలు, కళాశాల నిర్వహణ,నిర్దిష్ట ప్రమాణాలు కనుగుణంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తూ న్యాక్ కార్యాలయం నుంచి కళాశాలకు ఇ మెయిల్ ద్వారా పొడిగింపు సమాచారం వచ్చింది అన్నారు.2019, మార్చ్ నెలలో లభించిన న్యాక్ బి ప్లస్ గ్రేడ్,ఈ సంవత్సరం మార్చి నెల వరకు మాత్రమే ఉండేదని,దానిని ఇప్పుడు డిసెంబర్ 31, 2029 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.కళాశాల లకు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే న్యాక్ గ్రేడ్ కళాశాల కు రెండోసారి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ,కళాశా ల న్యాక్ గ్రేడ్ పాయింట్ షీట్ ను వారు సోమవారం కళాశాలలో ఆవిష్కరించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన కళాశాలగా మరోసారి ఉండడానికి ఈ న్యాక్ గ్రేడ్ దోహదపడుతుందన్నారు. ఎంతోమంది విద్యార్థుల జీవన ప్రమాణాలను పెంచడానికి, వేదికగా నిలబడడానికి ఈ కళాశాల తోడ్పడుతుందని,ఈ సమయంలో ఈ గ్రేడ్ తిరిగి మళ్ళీ రావడం గర్వకారణంగా ఉందన్నారు.ఇందుకు సహక రించిన వారందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేసి, అభినందనలు అందజేశారు. మరోసారి కళాశాలకు న్యాక్ గ్రేడ్ గుర్తింపు రావడానికి సహకారాన్ని అందించిన డాక్టర్ నటరాజ్ ను సత్కరించారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.అందరి సహకా రంతోనే ఈ ఘనత సాధించామని,ఇది విద్యార్థుల భవిష్య త్తును మరింతగానో ఉపయోగ పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.గోపాల్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.నటరాజ్ మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాక కై నిరీక్షణ.

సిపిఎం





**పోడూరు / పెనుగొండ , జులై 7,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోసం కాలనీలలో నివసిస్తున్న పలు పేద కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ లో ప్రభుత్వకాలనిలో సోమవారం ఆయన పర్యటించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గత ప్రభుత్వం ఇచ్చిన కాలనీలలో ఎటువంటి మౌలిక సదుపాయాలు లేక అధికారులు చుట్టూ తిరుగుతున్నప్పుడు ఎమ్మెల్యే మీ కాలనీకి వస్తారని, చూస్తారని, సదుపాయాలు కల్పిస్తారని చెప్పడం జరుగుతున్నదన్నారు. ఆచరణలో ఎమ్మెల్యే కోసం నిరీక్షణే తప్ప పనులు ఏమి జరగడం లేదని ఆయన విమర్శించారు.ఇటీవల పెనుగొండలో అడ్డపుంత కాలనీ మరియు మునుమర్రు రోడ్డు కాలనీ ప్రజలు మండల అధికారులను కలిసినప్పుడు పై సమాధానమే వచ్చింది. ఇదే పరిస్థితి పెనుగొండ మండలంలోని అన్ని కాలనీలలో కొనసాగుతుందన్నారు. కనీస వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెనుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రీనగరేశ్వర కాలనీ ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం పెనుగొండ బజార్ రోడ్డు మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. రోడ్లుపై గుంతలు పూడ్చాలని, గ్రావెల్ రోడ్లు వేయాలని, వీధిలైట్లు వెలిగించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మురుగునీరుపారుదలకు ఏర్పాట్లు చేయాలని నినదించారు. ముందుగా తహసిల్దార్ జి అనిత కుమారి మరియు మండల పరిషత్ అధికారి సూర్యనారాయణ మూర్తిలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్ వెంకటేశ్వర రావు, మాదాసు నాగేశ్వరరావు శ్రీ సంపత్ వినాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు, మహిళలు నార్ల పుష్ప వెంకటలక్ష్మి, యండమూరి సత్యవతి, దొండా వెంకటరత్నం, ఎస్.కె ఆషా, బాలం లక్ష్మీ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**గుంతకల్లు జులై 7 (ప్రజా జ్యోతి):** ఉరవకొండ పట్టణ మునందు ఓల్డ్ బస్టాండ్ దగ్గర నిర్మించిన మాదిగల ఆత్మగౌరవం స్తూపం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను కేక్ కట్ చేసి మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తూ జోహార్లు తెలుపుతూ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాస్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సభను ఉద్దేశించి మాట్లాడుతూ 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం నందు 20 మంది మాదిగ యువకులతో పురుడు పోసుకొని ఇండియా వరకు ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా మాదిగ పెద్దలు నాయకులు కార్యకర్తలు తీసుకెళ్లి సుప్రీంకోర్టులో న్యాయం కోసం పిటిషన్ వేసి పోరాడిన విజయమే 01/08/2024న ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన తీర్పును చారిత్రాత్మకమైన తీర్పును సుప్రీంకోర్టు ఇవ్వడం జరిగింది.ఈ తీర్పుద్వారా ఎస్సీ లో ఉన్న 59 మాదిగ మాదిగ ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం ఏ బి సి మూడు గ్రూపులుగా కేటగిరేషన్ చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరగడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాట ఫలితమే ఎస్సీ కేటగిరేషన్ రావడం జరిగింది.ఈ పోరాటంలో ఎంతోమంది మాదిగ బిడ్డలు ఆత్మబలి దానాలు ప్రాణ త్యాగాలు చేసుకోవడం జరిగింది.గత 30 సంవత్సరాలుగా పోరాడిన పోరాట ఫలితమే ఎస్సీ కేటగిరేషన్ కావున ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరులకు మాదిగ వీరులకు జోహార్లు అర్పిస్తూ నివాళులర్పి స్తూ కార్యక్రమాన్ని నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు రాజు మాదిగ,రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి మాదిగ,గురవకొండ తాలూకా అధ్యక్షులు రాంపల్లి చెన్నప్ప మాదిగ,వెలగొండ ఓబన్న మాదిగ,మండల అధ్యక్షులు సురేష్ మాదిగ,ఉపాధ్యక్షులు గంగాధర్ మాదిగ,రామాంజనే యులు మాదిగ, గుంతకల్లు మండల ఉపాధ్యక్షులు జయరామ్ మాదిగ, గుంతకల్లు మండల సహాయ కార్యదర్శి నాగప్ప మాదిగ, యువసేన మండల ఉపాధ్యక్షులు వన్నూరప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు విమర్శలు తగదు సువ్వారి

పల్లెల అభివృద్ధి కనిపించడం లేదా ?
అవినీతి చేసే ప్రభుత్వం కూటమి కాదన్న విషయం గుర్తు పెట్టుకో
విమర్శలు చేయడం మానుకోవాలి
ఏడాది కాలంలోనే నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి
రాష్ట్ర వ్యాప్తంగా గుంతలు లేని రహదారులు నిర్మించిన ఘనత కూటమిది
ఎమ్మెల్యే రవికుమార్ ను విమర్శించే స్థాయి నీకు లేదు
స్వతంత్ర అభ్యర్ధి సువ్వారి పై మండల అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ఫైర్




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ నాయకత్వంలో నియోజకవర్గం స్వర్ణ నియోజకవర్గంగా మారిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు అన్నారు.నియోజకవర్గంలో ఎక్కడా చూసిన అభివృద్ధి కనిపించడంతో ఓర్వలేక తప్పుడు విమర్శలు చేయడం తగదని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ పై మండి పడ్డారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలో ప్రతీ ఒక్క గ్రామంలో రహదారులు , సీసీ రోడ్లు నిర్మించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దానికి నిదర్శనమే నేడు ఏ గ్రామాన్ని చూసిన అర్థమవుతుందన్నారు. గత ఐదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందని అప్పుడు ఏమయ్యావ్ సువ్వారి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రవికుమార్ ను విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు. భూత అద్దం లో చూసినట్లు అనవసరమైన విమర్శలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పల్లెల అభివృద్ధి నీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డు పడితే ఉపేక్షించేది లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధిని వైసిపి అధికారం చేపట్టి విధ్వంసానికి గురు చేసిందన్నారు. అటువంటి గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమ పడితే ఆయన బాటలోనే నియోజకవర్గ అభివృధికి ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఉపాధి అవకాశాలు,సాగు నీరు ,త్రాగు నీరు , ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా , రహదారుల సమస్యలు లేకుండా,విద్య ,వైద్యం ,వ్యవసాయం అన్ని రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణ నియోజకవర్గాన్ని తయారు చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రవికుమార్ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఇకనైనా తప్పుడు విమర్శలు చేయడం మానుకోవాలని, జరుగుతున్న అభివృద్ధిని ప్రతీ ఒక్కరూ చూస్తున్నారని అన్నారు. అవినీతి రాజకీయాలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ , ఖండాపు శ్రీనివాస రావు , సువ్వారి మదు , పసుపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ



**బద్వేల్ జూలై 7 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి ఇచ్చిన పిలుపులో మేరకు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గురయ్యా అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని గత ప్రభుత్వంలో విభజించు పాలించు అనే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు ఒక రకమైన వేతనం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకొక విధంగా ఇచ్చారు, అయితే ఉన్నటువంటి కార్మికులు అందరూ కూడా మున్సిపాలిటీని నమ్ముకుని పని చేస్తా ఉన్నారు, ఈరోజు నిత్యవసర వస్తువుల ధరలు అనుకూలంగా కూడా వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని వారన్నారు, రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అందించాలని అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడ్ని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు, శ్రీనివాసరాజు, ఆదినారాయణ, వెంకట్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, దేవా, శ్రీనివాసులు, నరసయ్య, బాబి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డ్రైవర్ల నైపుణ్యాల పెంపుదలకి నాలుగు రోజుల శిక్షణ

ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్



**బాపట్ల జులై 7 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ వాహన డ్రైవర్ల నైపుణ్యాల అభివృద్ధికి డ్రైవర్ ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్ ను జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం జూలై 7 నుంచి 10 వరకు నాలుగు రోజులపాటు రెండు బ్యాచ్‌లుగా నిర్వహించనున్నారు. తొలి బ్యాచ్‌లో 40 మంది డ్రైవర్లు శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతతో, వాహన పనితీరు పట్ల అవగాహనతో విధులు నిర్వహించాలని సూచించారు. నిద్రమత్తు, అలసట ప్రమాదకరమని, అవసరమైతే విశ్రాంతి తీసుకోవాలన్నారు. వీవీఐపీ కాన్వాయ్, అత్యవసర పరిస్థితులపై ప్రత్యేక శిక్షణతో పాటు వాహన నిర్వహణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. కుటుంబ బాధ్యతను గుర్తు చేసుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఆర్డీఎస్పీ పి.విజయ సారధి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను వెంకట రంగారావు, ఎంటిఆర్ఐ శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## అలుపెరగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు దొప్పులపూడి ప్రభాకర్ రావు మాదిగ

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**కంచికచర్ల, జూలై 07 (ప్రజాజ్యోతి)** కంచికచర్ల పట్టణంలోని అరుంధతి కాలనీలో ఎంఎస్ పి మండల అధ్యక్షులు దొప్పులపూడి ప్రభాకర్ రావు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ప్రభాకర్ రావు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.మందకృష్ణమాదిగ ఆలుపెరుగని పోరాట యోధుడని, బహుజన నాయకుడిగా అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచాడన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రతి మాదిగ బిడ్డ మందకృష్ణ మాదిగను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలని ప్రభాకర్ రావు మాదిగ పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్య జ్వాల ఉద్యమ పోరాటపాటిమ ద్వారా గల్లీ నుంచి ఢిల్లీ వరకు వామపక్షాలతో కలిసి ప్రజల సమస్యలను నేరుగా ప్రధాన మంత్రికి దృష్టికి తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర వహించారని ఆయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసే మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొండూరు శరత్ మాదిగ మాదుగుల ఆంజనేయులు మాదిగ, శేషం కనకరత్నం మాదిగ, మాదుగుల రవితేజ మాదిగ సురేష్ మాదిగ చంటిబాబు మాదిగ, వెంకట్ మాదిగ మాదిగ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## మహనీయుల త్యాగాలకు ప్రతీక మొహరం

నందిగామ పీర్ల చావడిలో భారీ అన్నదానం



**నందిగామ, జూలై 07 (ప్రజాజ్యోతి)** నందిగామ పట్టణం భారత్ టాకీస్ రోడ్ లో గల పీర్ల చావడిలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రార్ధనాలు అనంతరం షేక్ సమీర్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మస్థాపన కోసం కర్బలా మైదానంలో మహనీయులు హజరత్ ఇమామ్ హుస్సేన్ 72 మంది కుటుంబ సభ్యులతో కలిసి వేలాది మందితో కూడి ఉన్న ఎజిత్ తో విరోచితంగా పోరాడి ఇస్లాం ధర్మాన్ని కాపాడడానికి అసువులు బాశరన్నారు.అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడానికి ప్రతి ఏడాది మొహరం పండుగను శాంతియుతంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం ఖాజా,నాగి,యాకూబ్ అలీ,పండు,యాసీన్ గౌసీ,హలీం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 3000 మందికి అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా మొహరం పండగను నందిగామ పట్టణ పీర్ల చావడిలో ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలను పాటించని జుబేర్ వాటర్ ప్లాంట్ పై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

**బద్వేల్ జూలై 7 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జుబేర్ వాటర్ ప్లాంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ లు సంయుక్తంగా మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ వార్డ్ సచివాలయం 1123021,14వ వార్డు మహబూబ్ నగర్ పరిధిలో జుబేర్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు వాటర్ ప్లాంట్ నిర్వహణ కోసం ప్రభుత్వం నిర్దేశించిన ఐఎస్ఐ, బిఐఎస్, ఎఫ్ఎస్ఎస్ఎఐ సంస్థల నుండి అనుమతులేవి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా మంచినీటిని అధిక ధరలకు విక్రయిస్తూ, సరైన నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, జనావాసాల మధ్యలో వాటర్ ప్లాంట్ నిర్వహిస్తూ, మంచినీటి కొరకు వచ్చిన కస్టమర్లతో దురుసుగా మాట్లాడుతూ, వాటర్ క్యాన్లను శుభ్రం చేయుటకు అవసరమైన ఏర్పాటు చేయకుండా,నీరు ఫిల్టర్ అయ్యే క్రమంలో వచ్చు నీటిని ఇంకుడు గుంత నిర్మించకుండా మున్సిపాలిటీ కాలువలో వదులుతూ, సదరు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకై ముందస్తుగా తీసుకున్న ప్రభుత్వ అనుమతులను తెలుపుతూ ప్లాంట్ వద్ద నోటీసు బోర్డు కూడా ఏర్పాటు చేయకుండా, వాటర్ ప్యూరిఫైడ్ అవుటకు నాణ్యమైన కెమికల్స్ వాడకుండా, టిడిఎస్ లెవెల్స్ సక్రమముగా సరైన మోతాదుల్లో పాటించకపోవడం వలన సదరు ప్లాంట్ ద్వారా నీరు కొనుగోలు చేసే కస్టమర్లకు పంటి దంతాలు రంగు మారడం మరియు ఎముకల సాంద్రత తగ్గిపోవడం జరుగుతున్నదని,సదరు వాటర్ ప్లాంట్ ను తనిఖీ చేసి వాటర్ ప్లాంట్ నిర్వహణ కొరకు ప్రభుత్వం నిర్దేశించిన



అనుమతులు సక్రమంగా ఉన్నవో లేవో పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు తూట్లు పొడుస్తూ యదేచ్ఛగా వ్యాపారం సాగిస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్న జుబేర్ వాటర్ ప్లాంట్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున, ముడమాల ఓబుల్ రెడ్డి, సంబటూరు రవికుమార్, సుధాకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల

- సీయం సహాయ నిధి ద్వారా ఆప్తులకు ఆపన్న హస్తం
- 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దగ్గుమళ్ల ప్రసాదరావు
- చిత్తూరు పార్లమెంటు సభ్యునికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

**జూలై 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్లు గ్రామానికి చెందిన యన్.నాధముని( 42,746), జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195), ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917), పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000), వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945), చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా



నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# కూటమి హాయంలో ఉపాధి పనులు నిధులలో జాప్యం

- ఉపాధి పనులను కూటమి నాయకులకు ఉపాధిగా మార్చొద్దు
- ఏడాది లో జరిగింది సుపరిపాలన కాదు అవినీతి పాలన
- చోద్యం చూస్తున్న ఉన్నత స్థాయి అధికారులు
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి
- నియోజకవర్గంలో 250 కోట్ల దోపిడీకి గురి చేస్తున్న ఎమ్మెల్యే
- అధికార పార్టీ నాయకులనే వెండర్లుగా చేయడం అన్యాయం
- స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ ఆరోపించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూటమి నాయకులకు ఉపాధిగా మార్చవద్దు అని హితువు పలికారు.నియోజకవర్గం లో అవినీతి జరుగుతుందని ఆరోపిస్తూ ఆయన ఆమదాలవలస లో తన కార్యాలయం వద్ద విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో జరిగింది సుపరిపాలన కాదు పూర్తిగా అవినీతి పాలన అని విమర్శించారు. జిల్లా స్థాయి అధికార యంత్రాంగం కూడా కూటమి అరాచకాలకు, ఒత్తిళ్లకు పూర్తి బందీ అయ్యారన్నారు. 2024- 25 సంవత్సరంలో ఉపాధిమెటీరియల్ పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలును విడుదల చేసింది కానీ అధికారులు బరితెగించి మార్గదర్శకాలు పక్కన పెట్టె పనుల చేయడం జరిగిందనిఆరోపించారు. ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం కలిగించడమే కాకుండా స్థానిక అధికార పార్టీ నాయకులు చెప్పిన వ్యక్తులను వెండర్లుగా నమోదు చేసి 250కోట్లు రూపాయలు దోపిడీకి పాల్పడటం అన్యాయమన్నారు. మండల స్థాయి అధికారులు అయినప్పటికి ఎంపీడీవోలు చట్ట వ్యతిరేకంగా మెటీరియల్ వెండరల్లుకు పిలువకుండా అధికార పార్టీ శాసనసభ్యుడు కూన రవికుమార్ చెప్పిన వ్యక్తులకు ఎక్కడో నెల్లూరు, రాజమండ్రి శ్రీకాకుళం ఉన్న వ్యక్తులుకు ఆమదాలవలస నియోజవర్గం పొందూరు ,ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలంలో వెండర్లగా వేసి వాటి పనులు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో సరుబుజ్జిలి చెందిన వ్యక్తి బూర్జ మండలం రోడ్లను వేయడం జరిగిందని , రోడ్లు వేయడం కాకుండా ఒక రైతు పంట పొలాల 56 సెంట్లు స్థలం లో వేయడంతో ఈ విషయం పై ప్రశ్నించారనే కక్ష సాధింపుతో అతని పొలంలో ఉన్న టేకు చెట్లను బోరు షెడ్ నుబోరును తీసి నాగావళి నదిలో వేయడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యల పట్ల ,ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటానికైనా, నాయపోరాటానికైనా సిద్ధంగా ఉన్నాన్నారు. మండల మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆదేశాలు దిక్కరించి బూర్జ మండలం తోటవాడ చెరువులో ఓవర్ హెడ్ ట్యాంక్ ను ఏ విధంగా కడతారని, ఇంజనీరింగ్ అధికారులు బరితెగింపుకాదా అని ప్రశ్నించారు. రాజకీయ అండదండలు ఉన్నాయని సుప్రీం కోర్ట్ అధికారం విస్మరించి, ఏ విధంగా ఆర్ అండ్ బి రోడ్డు వేస్తున్నారని ,900 ఎకరాలు పంట పొలాలకు అయ్యకట్ట డ్యామేజ్ అవుతుందని పేర్కొన్నారు. బూర్జ మండలం లో 16పంచాయతీకు చెందిన పనులు సరుబుజ్జిలి చెందిన వ్యక్తుల



తో చెందిన చేయడంతో ఎన్ని కోట్లు చేతులు మారాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పొందూరు మండలం చెందిన మొదలవలసలో 13 పనులను కూన రవికుమార్ బంధువు మున్సిపాలిటీకి చెందిన వ్యక్తికి కట్టబెట్టడం వెనుక ఉన్న చీకటి కోణం ఏమిటి అని ప్రశ్నించ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమూరు 30,000 కోట్లు ,జిల్లా లో సుమారు 2500కోట్లు, ఆమదాలవలస నియోజకవర్గం లో 250కోట్లు దోపిడీ జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంతటి అవినీతి జరుగుతున్న నేపథ్యంలో జనసేన అధ్యక్షులు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులుగా ఉన్న పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా స్పందించాలన్నారు. ఈ పనులను చట్ట వ్యతిరేకంగా ప్రైవేట్ వ్యక్తులు తో చేపడుతున్నప్పటికి గ్రామపంచాయతీ హక్కులును రక్షించడంలో దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వెంటనే చట్ట బద్దంగా ఈ పనులును గ్రామం పంచాయతీ ల ద్వారా చేపట్టావలిసినదిగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్వర్ణాంధ్ర విజన్- 2047 కు అనుగుణంగా తుడా మాస్టర్ ప్లాన్స్








- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన లో తమవంతు సహకారం...
- తిరుపతి జిల్లా అభివృద్ధికి ముందు వరుసలో తుడా..
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

**జూలై 7 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్వర్ణాంధ్ర విజన్- 2047లో భాగంగా డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ మరియు పి4 పై రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన సోమవారం తిరుపతి కలెక్టరేట్ నందు వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఏరంగాల అభివృద్ధికి కృషి చేయాలి, ఏ రంగం నుంచి తక్కువ ఆదాయం వస్తుంది, ప్రజలకు మౌలిక వసతులు కల్పన,పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయ రంగానికి ఊతం, సేవల రంగాల మెరుగుదల, పేదరిక నిర్మూలన తదితర అంశాలపై కులంకుశంగా వివరించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని నెంబర్1 గా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా అందరూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి తో పాటు తుడా పరిధిలోని 7 నియోజకవర్గల విజన్ ప్లాన్ల రూపకల్పనలో తుడా భాగస్వామ్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరికి అనుగుణంగా తుడా ప్లాన్స్ రూపకల్పన జరుగుతుందని స్పష్టం చేసారు. తిరుపతి జిల్లాను రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలబెట్టడానికి తుడా కృషి చేస్తుందని వివరించారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) జులై 07** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. కల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, యం.ఎస్.పీ నాయకుల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61 వ జన్మదిన వేడుకలు మరియు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న సీనియర్ నాయకులను, విలేకరులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పాములు కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. 30 సంవత్సరాల పోరాటంలో ఎన్నో ఉద్యమాలు చేశామని వాటి ఫలితమే నేడు ఎస్సీ వర్గీకరణ సాధించామన్నారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్లేక్సీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఫ్లేక్సీ కి పాములకుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జయరాజు, ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు బీ.తాండ్రపాడు పెద్ద లక్ష్మన్న, పాములకుమార్, చందు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ లో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యూవలరీ షో



**రాజమండ్రి/తాళ్లపూడి, ప్రజాజ్యోతి న్యూస్** రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద గల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంలో ప్ర త్యేకంగా తయారుచేసిన ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను రా ష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగావిచ్చేసిప్రారంభించారుఈ ఆర్టిస్ట్రీ బ్రాండ్ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్య తతో తయారు చేశారని, కళాత్మ కంగా నిలుస్తాయని ఈఆభర ణాల ప్రదర్శన ఈనెల 5 నుంచి 13 వరకు జరుగుతుందని షోరూం మేనేజర్ వెంకట లక్ష్మీపతి తెలిపారు. షోరూం డైరెక్టర్ ఇషాం మహమ్మద్ అలీ, మాట్లాడుతూఆర్టిస్ట్రీ షో సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేకఆఫర్లనుపొందవచ్చునని, బంగారు ఆభరణాల, రత్నాభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 30% తగ్గింపు, మరియు వజ్రాభరణాల వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపు ఉన్నదని తెలిపారుప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో మలబార్ నిలిచింద ని మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎర్రంశెట్టి అయ్యప్ప, మార్కెటింగ్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ లు ఉన్నమట్ల నరసన్న, పిల్లి విగ్నేష్ మరియు షోరూం సిబ్బంది పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన టిడిపి నాయకులు

ఎస్ .రాజీవ్ కృష్ణ





**తాళ్లపూడి,జూలై7, ప్రజాజ్యోతి న్యూస్** మలకపల్లి గ్రామం మద్దిపాటి ప్రకాశం, ప్రభాకర్, మరియు రామారావు తల్లి మద్దిపాటి లక్ష్మి ఇటీవల మరణించటం జరిగింది ఈ సందర్భంగా మలకపల్లి గ్రామం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి నివాళి అర్పించిన రాజీవ్ కృష్ణ అనంతరంధర్మవరం గ్రామంలో దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సౌమ్య కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికిప్రగాఢసానుభూతి తెలుపుతూ ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామ నాయకులను అధికారులతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరిన ఎస్ .రాజీవ్ కృష్ణ

# నకిలీ బంగారంతో రుణాలు సొసైటీ బ్యాంకు లో నిధులు గోల్ మాల్

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
ఆందోళనలో ఖాతాదారులు
కలెక్టర్ కు ఫిర్యాదు






**తాళ్లపూడి, జూలై 7,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం రాగోలపల్లి గ్రామంలో ఒక సంఘటనఆలస్యంగావెలుగులోకి వచ్చింది. రైతులకు బంగారం పై రుణాలు, క్రాప్, ఎరువుల లోన్లు తదితరరైతుల అభివృద్ధికోసంప్రభుత్వంకోపరేటివ్ సైటీలద్వారా కార్యకలా పాలు నిర్వహించడం జరుగు తుంది. అలాంటి సంస్థలో గోల్డ్ అప్రైజర్ గా వ్యవహరించే వ్యక్తి నకిలీ బంగారం అదే బ్యాంకులో పెట్టి సుమారు 15 లక్షల 90 వేల వరకు రుణంపొందడం జరిగినట్లు ఆరోపణ. దీనిపై చెకింగ్ ఆఫీసర్ కి అనుమానం వచ్చి తనిఖీ చేయగా ఆ బంగారం నకిలీ అని తేలింది. ఈ విషయం గుట్టు చప్పుడు కాకుండా కొంత సమయం అడిగి నగదు జమ చేయడం జరిగింది. ఇదిలా ఉండగా రైతులకు మరొక పెద్ద సమస్య వచ్చి పడింది. ఈ బ్యాంకులో సెక్రెటరీగా పనిచేస్తున్న వ్యక్తి పై బ్యాంకులోఅవకతవకలుచేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆ బ్యాంకులో రుణాలు పొందిన రైతులను అడగగా ఈరోతు లక్ష్మి అనే మహిళా రైతుసొసైటీనందురూ.55,000/-లు అప్పు తీసుకున్నానని సంఘ సొసైటీ నందురూ .90,000/-లు తీసుకున్నట్లుగా సెక్రటరీ రాశారని మరియు 2018లోరూ. 6,000/-లు మరియు రూ.20,000/-లు ఒకసారి మొత్తం ఓవర్ డ్యూ రూ.1,15,674/-లు నేను తీసుకోకుండా ఆన్లైన్లో మరియు గత ఆడిట్ రిపోర్టులో కూడా నాపేరు మీద బాకీ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మరొక రైతు ఖండవల్లి మాణిక్యం మాట్లాడుతూ సొసైటీనందు రూ.52,000/-లు అప్పు తీసుకున్నాను, కాని సంఘ సొసైటీనందు మరో రూ.25,000/-లు ఓన్ ఫండ్ లోను తీసుకున్నట్లుగా సెక్రటరీ రాశారని అది ఓవర్డ్యూ గా చూపిస్తుందని నేను తీసుకోకుండా ఆన్లైన్లో మరియు గత ఆడిట్ రిపోర్టు లో కూడా నా పేరు మీద బాకీ చూపిస్తున్నారని తెలిపారు. మరొక రైతు కొండేపాటి. లక్ష్మీ గాంధీ మాట్లాడుతూ తన బ్యాంకులో రుణం తీసుకుని తిరిగి చెల్లించడం జరిగిందని మరల రుణాన్ని చెల్లించాలని బ్యాంకు వారు చెప్పడం జరిగింద ని నేను ఒక్క రూపాయి కూడా బ్యాంకుకి బాకీలేదనితెలిపారు. దుగ్గిరాల శ్రీనివాస్ మాట్లాడు తూ బ్యాంకులో నకిలీ బంగార విషయం తెలియగానే తన పేరు మీద ఉన్న డిపాజిట్లను తెచ్చి వేయడం జరిగిందని తెలిపారు. సుమారు 200 రైతులు తీసుకోలేని రుణాలు వారి పేరు మీద ఆన్లైన్ అవ్వడం తో లబోదిబోమం టున్నారు. సుమారు గా 2 కోట్ల దాకాఅవినీతిజరిగిఉండవచ్చునని రైతులు తెలిపారు. చాలామంది రైతులకు ఆ బ్యాంక్ సెక్రటరీ ఫోన్ నెంబర్ ని లింక్ చేయడం జరిగిందని. ఎవరైనా రుణాలు చెల్లించడానికి వెళితే తన ఫోన్ పే నెంబర్ కి డబ్బులు కొట్టించుకునే వాడని అవిబ్యాంకుకిజమచేయకుండా సొంతం గా వాడుకున్నట్లు భావిస్తున్నామని అన్నారు. దీనిపై పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కుఫిర్యాదుచేయడంజరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. దీనిపై డీసీఓ ని వివరణ కోరగా నకిలీ బంగారం పై రుణం నిజమేనని దాన్ని రికవరీ చేయడం జరిగిందని ఇప్పుడు రైతులు ఇచ్చిన లోన్ ల అవక తవకల ఫిర్యాదు పై 51 ఎంక్వయిరీ వేసి అనంతరం నేరం రుజు వైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు

# మహిళలు వేధింపులకు గురైతే పిర్యాదు చేయాలి

చట్టాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలి
మహిళల భద్రత కొరకు కట్టుదిట్టమైన చర్యలు
ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** మహిళలు వేధింపులకు గురైతే తప్పనిసరిగా పిర్యాదు చేయాలని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మహిళలపై జరుగుతున్న దాడులపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలను , చిన్న పిల్లలను గౌరవించాల్సిన భాధ్యత అందరి పైన ఉందన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎంతటివారికైన చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా తమను తాము రక్షించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ మడ్డి లావణ్య , భోధన , బోధనేతర సిబ్బంది,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

అందుకనుగుణంగానే జేఎన్టీయూలో రతన్ టాటా ఇన్నోవేషన్ స్పోక్ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావుతో సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జేఎన్టీయూలో ఏర్పాటవుతున్న స్పోక్ పై చర్చలు



**గుంతకల్లు ప్రతినిధి జూలై 7 (ప్రజా జ్యోతి):** ప్రతి ఇంట్లో ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జేఎన్టీయూలో ఏర్పాటు కాబోతున్న స్పోక్ సెంటర్ పై ఆయన వీసీ సుదర్శన్ రావ్ తో సమావే శమయ్యారు.అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో వీసీతో స్పోక్ కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. ఇప్పటికే స్పోక్ కు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసింది. సెంటర్ ఏర్పాటుపై ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ప్రధానంగా ఎక్కువ మంది యువతకు అవకాశం కల్పించే విధంగా ఈ సెంటర్ ఉండాలని ఆయన జేఎన్టీయూ వీసీని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జేఎన్టీయూలో ఒక స్పోక్ ను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్, స్టార్టప్‌ల ప్రోత్సాహం కోసం ఈ స్పోక్ ఒక కేంద్రంగా పనిచేయనుం దన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించ డం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం,ఉపాధి అవకాశాల ను సృష్టించడం వంటివి జరుగుతాయన్నారు. ఈ ప్రాజెక్టులో గ్రీన్‌కో ఎనర్జీ , అవంతి గ్రూప్ వంటి ప్రముఖ సంస్థలు గవర్నింగ్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపర చడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అత్యంత కరువు జిల్లాగా ఉన్న అనంతపురంలో ఈ కేంద్రం ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే దీని కార్యకలాపాలు కూడా ప్రారంభం అవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే తాటతీస్తా

ఎస్సై తిమోతి

**కలసపాడు జూలై 7 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక మండల పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్సై తిమోతి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోమవారం నాడు రామాపురం గ్రామంలో అక్రమ మద్యం నిర్వహిస్తున్న బుట్ట సుబ్బరాయుడు, బోయపాటి వెంకటరత్నం,బాసిరెడ్డి రామ లక్ష్మమ్మ , వీరి వద్ద నుండి 43 బాటిల్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు, గ్రామాలలో ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మినట్లు మా దృష్టికి వస్తే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విలేకరులను బెదిరిస్తున్నమైదానప్రాంతభూమి వ్యాపారులు.

అనంతగిరి మండలం. జులై 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వం దృష్టికి సమాచారం అందించడమే పత్రికల యొక్క ముఖ్య ఉద్దేశం ఎక్కడైతే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారో. అక్కడికి వెళ్లి సమాచారం సేకరించి పత్రికల ద్వారా అధికారులకుసమస్యలను తెలియపరిచి పరిష్కారందిశగా పనిచేయడమే విలేకరులబాధ్యత. అటువంటిది విలేకరులను అదిరించి.బెదిరించి భయభ్రాంతులకుగురిచేసే పనిలో కొందరు భూవ్యాపారులు ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం కొండిబా.టోకూరు.బింపోలు గ్రామ పంచాయతీల పరిధి గిరిజన గ్రామాలలో బినామీ పేర్లతో భూముల కొనుగోలు.అక్రమరెస్టారెంట్ల నిర్మాణాలు. ప్రభుత్వ భూములుకబ్జావంటిఅనేక అవినీతి.అక్రమాలు.మోసాలుగూర్చి విలేకరులు వార్తలురాసిపత్రికలద్వారావాస్తవాల్లను ప్రజలకు చేరవేస్తున్నారనేకక్షతో కొందరుమైదాన ప్రాంత భూముల వ్యాపారులు స్థానిక విలేకరులను అనుచరులతో బెదిరింపులకదిగుతున్నారు. ముఖ్యంగా వివిధ పార్టీలకు చెందిన గిరిజన నాయకులే భూవ్యాపారులకు కొమ్ముకాస్తున్నారు అక్రమ భూమి వ్యాపారులకు ఎవరైతే చోటా నాయకులు కొమ్ముకాస్తున్నారోఅటువంటివారి పేర్లుత్వరలోపత్రికలద్వారా వెలుగులోకి వస్తాయి.

## ఘనంగా పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ జన్మదినం..



**( ప్రజా జ్యోతి రిపోర్టర్) జూలై 07** కర్నూలు జిల్లాలో మందా కృష్ణ మాదిగ సేవలు గననియమని ఏబీసీడీ వర్గీకరణ విజయోత్సవం సందర్భంగా ,అలాగే పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ జన్మదినంపురస్కరించుకొని , ఎమ్ ఆర్ పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా (ఎమ్ ఎల్ ఎఫ్) మాదిగ లాయర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో.. మందా కృష్ణ మాదిగ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.. ముందుగా కేక్ కటింగ్ చేసి లాయర్లు అందరూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఎఫ్ రాష్ట్ర నాయకులు రవికాంత్ మాట్లాడుతూ. దేశం లో ఉన్నటువంటి అనుబంధ సంస్థలు, అనేకమైనటువంటి వుద్యమకారులు న్యావాదుల సలహాలు తీసుకవలంటూ.. 2008 లో తెలంగాణ, రాయలసీమ లో ఉన్న లయర్లతో కలసి ఉమ్మడి రాష్ట్రాలలో మాదిగ లాయర్ ఫెడరేషన్ స్థాపించారని తెలిపారు. ఏబీసీ డి వర్గీకరణకు ప్రధాని మోడీ ,తెలంగాణ, సీఎం రేవంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తి మద్దతు తెలిపారని వారికి కృతజ్ఞతలు అని అన్నారు అలాగే వర్గీకరణ లో మాదిగ లాయర్ల పాత్ర గణనియమైనదని అన్నారు.. ర్యక్రమంలో ఎమ్ ఎల్ ఎఫ్ నాయకులు రాజేష్ ,మదన్న,ప్రభాకర్ లు పాల్గొన్నారు

## పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 సమావేశాలు నిర్వహించాలి కలెక్టర్ మురళి




**బాపట్ల జూలై 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 సమావేశాలను పండుగలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమావేశాలు విజయవంతం చేయాలన్న కలెక్టర్, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులకు ముందుగానే ఆహ్వానాలు పంపించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల్లో గంజాయి, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని, ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి మొక్క నాటి సంరక్షించాలని తెలిపారు.జిల్లాలోని 1,818 పాఠశాలల్లో చదువుతున్న 1.59 లక్షల మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు అందజేసి, పూర్వ విద్యార్థులను వేదికపై ప్రేరణాత్మకంగా మాట్లాడించాలని సూచించారు. తల్లికి వందనం పథకం కింద నగదు పంపిణీ, విద్యార్థుల ఆరోగ్య కార్డులు, ప్రగతి నివేదికలు పంపిణీ కార్యక్రమాలూ జరగనున్నాయి.ఈ సమావేశంలో డీఈఓ పురుషోత్తం, ఏపీసీ నాగిరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, డిపీఓ ప్రభాకర్ రావు, అటవీశాఖ అధికారి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనకు తొలి అడుగు బాపట్లలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం



**బాపట్ల జూలై 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని సోమవారం బాపట్ల పట్టణంలోని 29, 28, 27వ వార్డులలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఆయన స్వయంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చే స్పందన దృష్టిలో ఉంచుకొని , సూపర్ సిక్స్ పథకాల అమలుపై అభిప్రాయాలు సేకరించారు. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, తల్లికి వందనం, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, ఉద్యోగులకు జీతాల చెల్లింపుతో ఆర్థిక కష్టాల మధ్యలోనూ ప్రజల సంక్షేమం బాటలో ముందడుగు వేసిందని ఎమ్మెల్యే తెలిపారు. పీ4 విధానం ద్వారా పేదల శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.కేంద్రం తో సమన్వయంతో రాజధాని నిర్మాణం, పోలవరం పనులు వేగవంతం చేయాలన్న సంకల్పంతో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాల్లో మొహరం వేడుకలు



**ప్రజా జ్యోతి తుగ్గలి** త్యాగాలకు ప్రత్యేకగా, కుల మతాలకు అతీతంగా మొహరం వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం తుగ్గలి మండల పరిధిలోని తుగ్గలి, రాతన, గిరి గట్ల, చెన్నంపల్లి,తదితర గ్రామాలలో పీర్లను ఊరేగించారు. హసన్ హుస్సేన్ ఇమామ్ ఏ ఖాసిం, అక్బర్ వలి తదితర పేర్లను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పీర్ల ఊరేగింపు తిలకించడానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం దఫన్ కార్యక్రమం నిర్వహించి మొహరం ముగింపు కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారి త్యాగాలను స్మరిస్తూ దుఃఖ సాగరంతో స్థానానికి చేరుకున్నారు. ఎలాంటి ఆవంచని ఆ సంఘటన జరగకుండా తుగ్గలి ఎస్సై బాల నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com